
అల్విన్‌కాలనీ డివిజన్‌లో
ఓటు హక్కు వినియోగించుకున్న స్థానిక ఓటర్లు


కూకట్‌పల్లి శేషాద్రి నగర్‌లో ఓటు వేస్తున్న
కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


కేపీహెచ్‌బీ డివిజన్ గీతాంజలి స్కూల్‌లో ఓటేసిన
కాంగ్రెస్ నేత డా. సత్యం శ్రీరంగం కుటుంబీకులు


వివేకానందనగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న
కాంగ్రెస్ నాయకులు విద్యాకల్పన ఏకాంత్‌గౌడ్


ఓటు వేసిన అనంతరం బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,
ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


అల్లాపూర్ డివిజన్‌లో పోలింగ్ సరళిని ఓటర్లను అడిగి
తెలుసుకుంటున్న మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి


ఎల్లమ్మబండ శిల్పా బృందావనంలో ఓటేసిన
బీఆర్‌ఎస్ నేత సతీష్ రావుతో వాకర్స్


ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్‌ఎస్
నాయకులు అమ్రేష్ గౌడ్ కుటుంబ సభ్యులు


అల్లాపూర్‌లో ఓటు వేసిన
కార్పొరేటర్ సబిహా బేగం దంపతులు


కేపీహెచ్‌బీ డివిజన్‌లో ఓటు వేసిన ముమ్మారెడ్డి ప్రేమకుమార్,
ఆయన కుటుంబ సభ్యులు


ఓటర్ స్లిప్పుల పంపిణీలో కోటంరెడ్డి వినయ్‌రెడ్డి, బండి రమేష్,
టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, శేరి సతీష్‌రెడ్డి

ఉదయం మందకొడిగా..
సాయంత్రం దండిగా..!

కూకట్‌పల్లి నియోజకవర్గంలో.. 2019లో 51 శాతం - 2024లో 47.3శాతం పోలింగ్

మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గానికి సోమవారం జరిగిన ఎన్నికల్లో కూకట్‌పల్లి అసెంబ్లీ సెగ్మెంట్ ప్రజలు తమ ఓటు హక్కను వినియోగించుకున్నారు. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, రాజకీయ నాయకులు, ఎంపీగా పోటీ చేస్తున్న అభ్యర్థులు పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఓటింగ్ సరళిని అధికారులు, పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పలువురు ఓటర్లు ఉదయం నుంచి క్యూ లైన్లలో వేచి ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. – కూకట్‌పల్లి


వివేకానందనగర్ డివిజన్‌లో ఓటు వేసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే
అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి రంగారావు తదితరులు


వెంకటేశ్వరనగర్‌లో పోలింగ్ సరళిని పరిశీలించిన
శేరిలింగంపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు వి. జగదీశ్వర్‌గౌడ్


హనుమాన్ నగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న
అధ్యక్షుడు విఠల్‌తో కాలనీ వాసులు


శ్రీవివేకానందనగర్‌లోని పోలింగ్ సరళిని స్థానికుల నుంచి
అడిగి తెలుసుకున్న బీజేపీ నేత మాధవరం కాంతారావు


కూకట్‌పల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న
కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ


అంజయ్యనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఓటేసిన
కన్నె ప్రకాశ్, మక్కాల నర్సింగ్‌రావు


హస్మత్‌పేట్‌లో ఓటు హక్కును
వినియోగించుకున్న ఎం. నర్సింగ్

మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ పోలింగ్ వివరాలు

కూకట్‌పల్లి: మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో సాయంత్రం 5గంటల వరకు 46.27 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఈ నియోజకవర్గాల్లో అత్యధికంగా మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో సాయంత్రం 5 గంటల వరకు 52.13 శాతం పోలింగ్ నమోదయ్యిందని అధికారులు తెలిపారు.



నియోజకవర్గం	పోలింగ్ శాతం
కూకట్‌పల్లి	47.32
ఎల్‌బీనగర్	46.11
మల్కాజ్‌గిరి	51.97
మేడ్చల్	57.20
కుత్బుల్లాపూర్	49.10
కంటోన్మెంట్	50.34
ఉప్పల్	47.91
మొత్తం	50.12

ఎవరెవరు ఎక్కడ ఓటు వేశారో చూద్దాం..

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లిలోని శేషాద్రినగర్ కమ్యూనిటీహాల్‌లోని పోలింగ్ స్టేషన్ 12లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.
- కూకట్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా
- శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగారావు వివేకానందనగర్‌లోని సొసైటీ కార్యాలయంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు.
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు వివేకానందనగర్ డివిజన్‌లోని వీబీనగర్ అపార్టుమెంట్ వెల్ఫేర్ పోలింగ్ బూత్‌లో ఓట వేశారు.
- కేపీహెచ్‌బీకాలనీ గ్లోబల్ ఎడ్జ్ స్కూల్‌లో ముమ్మారెడ్డి ప్రేమకుమార్, ఆయన కుటుంబ సభ్యులు ఓటు వేశారు.
- కేపీహెచ్‌బీ డివిజన్‌లోని గీతాంజలి మోడల్ స్కూల్‌లోని బూత్ నం.340లో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కుటుంబ సమేతంగా వెళ్లి ఓటు వేశారు.
- ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ కోవెల్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటును వినియోగించుకున్నారు.
- బీజేపీ నాయకులు కన్నె ప్రకాశ్, మక్కాల నర్సింగ్‌రావు అంజయ్యనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఓటు వేశారు.


పర్వత్‌నగర్‌లో ఓటు వేసిన
దివ్యాంగుడు నాగిళ్ల రాజిరెడ్డి


పర్వత్‌నగర్‌లోని వృద్ధురాలిని
తీసుకొస్తున్న సిబ్బంది


వృద్ధురాలిని ఓటు వేసేందుకు
తీసుకొస్తున్న ఓ మహిళ



పర్వత్‌నగర్‌లోని మోడల్
పోలింగ్ కేంద్రం వద్ద..


బాగ్‌అమీర్‌లో పట్టభద్రుల
జేఏసీ నేత పాండురంగారావు


వివేకానందనగర్‌లో ఓటేసిన
వడ్డేపల్లి రాజేశ్వరరావు


ఓటేసిన బాలాజీనగర్ డివిజన్
కార్పొరేటర్ పగుడాల శిరీష


కేపీహెచ్‌బీలో ఓటేసిన
కార్పొరేటర్ శ్రీనివాసరావు


కూకట్‌పల్లి జెడ్పీహెచ్చఎస్‌లో
ఓటేసిన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్


కోవెల్స్ పాఠశాలలో ఓటేసిన
కార్పొరేటర్ ముద్దం నర్సింహ

ఆర్‌పీని ఉద్యోగం నుంచి తొలగించాలని ఫిర్యాదు

కూకట్‌పల్లి: మూసాపేట సర్కిల్ 23లో ఔట్ సోర్సింగ్‌లో యమున అనే మహిళ ఆర్‌పీగా కేపీహెచ్‌బీ డివిజన్‌లో విధులు నిర్వర్తిస్తోంది. యమున కాంగ్రెస్‌లో చేరి మహిళా గ్రూపులను ప్రభావితం చేస్తోందనే విషయం బీజేపీ నాయకులు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే ఉద్యోగి ఇలా చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ మేరకు వారు మల్కాజ్‌గిరి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారికి, జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఆమెను ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

ఓటింగ్ సరళిని పరిశీలించిన సునీతారెడ్డి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని సోమవారం మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి పరిశీలించారు.

స్లిప్పుల పంపిణీ అంటూ.. డబ్బులు పంచుతూ.!

- బీజేపీ నేతల ఫిర్యాదు
- రూ.2.93లక్షల నగదు స్వాధీనం
- డబ్బులు పంచుతున్న కాంగ్రెస్ నేతల అరెస్టు


డబ్బులు పంపిణీ.. నగదు స్వాధీనం
చేసుకుని చూపిస్తున్న నేతలు

ఆల్విన్‌కాలనీ: లోక్‌సభ ఎన్నికల వేళ ఓటర్లను ప్రలోభ పర్చేందుకు డబ్బులు పంచి ఎరవేస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. హైదర్‌నగర్ డివిజన్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు ఓటర్ కార్డుల ద్వారా సమాచారాన్ని సేకరించి, ఓటరు స్లిప్పులు పంచే నెపంతో డబ్బులు పంచుతున్నారని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు.

◆ దీంతో కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్, పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని డబ్బులు పంచే వారిని నగదుతో పాటు పలు ఓటర్ కార్డులు, స్లిప్పులను, బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విచారణ చేపట్టిన పోలీసులు ముగ్గురు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2.93లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలీసులు పోలింగ్ బూత్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టారు.

పోలింగ్ బూత్‌లను సందర్శించిన బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి

ఓల్డ్‌బోయిన్‌పల్లి: డివిజన్‌లోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి సోమవారం మల్కాజ్‌గిరి లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ ముద్దంతో కలసి బూత్‌లను సందర్శించారు.


పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి
లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్


స్థానిక నాయకులతో ఓటింగ్ సరళిని తెలుసుకుంటున్న
కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్


ఓటు హక్కు వినియోగించుకున్న
పర్వత సతీష్ కుమార్, తదితరులు


ఓటు హక్కు వినియోగించుకున్న మూసాపేట డివిజన్
కార్పొరేటర్ మహేందర్‌తో బీసీ నాయకులు

ఓటు వేసింది 2,45,000 మంది ఓటర్లే.!

మొత్తం ఓటర్లు 4,82,056 మంది

కూకట్‌పల్లి: మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఉదయం నుంచి పోలింగ్ మొదకొడిగా సాగింది. చివరి నిమిషంలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు భారీగా తరలి వచ్చారు. మొదటి 2గంటల పాటు 5శాతం కూడా పోలింగ్ కాలేదు. ఉదయం 9గంటల వరకు 4.5 శాతం పోలింగ్ నమోదయ్యింది. 10 గంటలకు 6.28 శాతం, 11 గంటలకు 12.5 శాతం నమోదయ్యింది. అయితే ఎండ తీవ్రత ఉన్నప్పటికీ ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావటం జరిగింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 25.12 శాతంకు పెరిగింది.

◆ ఈ విధంగా సాయంత్రం 5 గంటల వరకు 43.23 శాతానికి ఓటింగ్ శాతం ఎగబాకింది. అనంతరం ఓటర్లు చివరి నిమిషంలో కూడా తమ ఓటు హక్కు నమోదు చేసుకోవటంతో మరో 10 శాతం పెరిగింది. నియోజకవర్గంలో 4,82,056 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 2 లక్షల 45 వేల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. 52 శాతం వరకు నమోదు కావచ్చని అధికారులు తెలిపారు.

వీధులన్నీ ఖాళీ...

◆ నియోజకవర్గంలో కోస్తాంధ్ర ప్రాంతానికి చెందిన వారు ఎక్కువ శాతం ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లారు. తెలంగాణ ప్రాంత ప్రజలు కూడా కొంతమంది కూలీలు, సాధారణ ప్రజలు తెలంగాణ పల్లెలకు వెళ్లి తమ ఓటు హక్కు వినియోగించుకోవటంతో కూకట్‌పల్లి ప్రాంతంలో ఓటింగ్ మందకొడిగా సాగింది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సందర్భంగా ఓటర్లు ఆ ప్రాంతానికి వెళ్లి పోవటంతో మరో సంక్రాంతి పండుగను తలపించే విధంగా కూకట్‌పల్లి ప్రాంతం కనిపించింది. గ్రామాలలో సంక్రాంతి పండుగ వస్తే గ్రామం నిండా జనాభా ఉంటారు. అందుకు విరుద్ధంగా కూకట్‌పల్లిలో మాత్రం వీధులన్నీ ఖాళీ అయిపోయాయి. అంటే ఇక్కడ 60 శాతానికి పైగా సీమాంధ్ర ప్రజలతో పాటు, తెలంగాణ వలస ప్రజలు ఇక్కడ నివాసం ఉంటున్నారు.

బోసిపోయిన కూకట్‌పల్లి పరిసరాలు..

◆ ఈసారి జరిగిన ఎన్నికల్లో కూడా సీమాంధ్ర ప్రజలు, తెలంగాణ వలస ప్రజలు గ్రామాలకు వెళ్లటానికి ఆసక్తి చూపటంతో కూకట్‌పల్లి ప్రాంతం బోసిపోయినట్లయింది. నియోజకవర్గంలో సీమాంధ్ర ప్రాంతీయులు ఎక్కువగా నివాసముండే కేపీహెచ్‌బీకాలనీ, బాలాజీనగర్, మోతీనగర్ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం చాలా తగ్గిపోయినట్లుగా తెలుస్తోంది. ఇక బాలానగర్, ఫతేనగర్, ఓల్డ్ బోయినపల్లి డివిజన్లలో కొంతమేర ఓటింగ్ శాతం పెరిగింది.